జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 7-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 418 పేజీలు: 4 వెల : రూ.7


* ఎమ్మెల్యే శంకర్ మౌనం దేనికి సంకేతం?
* మహిళా మార్ట్ నిధులపై పెరుగుతున్న అనుమానాలు
* ఎమ్మెల్యే ఆదేశాలను లెక్కచేయని వెంకటరావు, నాగలక్ష్మి
* వారికి అండదండల గుట్టు బయటపడేది ఎప్పుడు?
* మహిళా సంఘాలను భయపెడుతున్న మెప్మా అధికారులు
* టీఎల్ఎఫ్ నిధుల లూటీకి ఓబీ కమిటీ మద్దతు?
* 'జాతీయ వార్త'లో వరుస కథనాలతో కొందరిలో బెంబేలు
* మరింత సమాచారం ఇస్తామంటూ 'వార్త' ప్రతినిధులకు ఫోన్లు

## మేం.. ఎమ్మెల్యే మనుషులం.. అంటూ..
# బెదిరింపులు




**శ్రీకాకుళం, ఆగస్టు 6 (వార్త):** మహిళా మార్ట్‌లో అవినీతి ఆరోపణలు ఇప్పుడు కొత్త మలుపు తీసుకున్నాయి. 'మేము ఎమ్మెల్యే మనుషులం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ మెప్మా మేనేజర్ వెంకటరావు, జిల్లా మహిళా సంఘాల అధ్యక్షురాలు బలగ నాగలక్ష్మి అరాచకాలు సృష్టిస్తున్నారని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మాటలతోనే పలువురిని బెదిరించడమే కాకుండా, పత్రికల్లో వస్తున్న కథనాలను ఆపడానికి కూడా ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది.

**ఎమ్మెల్యే ఆదేశాలను లెక్కచేయని వైనం!**

వెంకటరావు, నాగలక్ష్మిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవల ఒక హెూల్‌సేల్ వ్యాపారి ఎమ్మెల్యే గొండు శంకర్‌ను ఆశ్రయించారు. సుమారు రూ. 4 లక్షల అప్పును వారు చెల్లించడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, వారిద్దరినీ పిలిపించి ఆ డబ్బు తిరిగి చెల్లించాలని ఆదేశించారు. అయితే, ఆ వ్యాపారి కథనం ప్రకారం, ఎమ్మెల్యే మాటను కూడా లెక్కచేయకుండా "మా దగ్గర అలాంటి బిల్లులు లేవు" అని బుకాయించారని ఆరోపించారు. ఎమ్మెల్యే మాటకు కూడా విలువ లేకుండా వారు ఇంత ధైర్యంగా వ్యవహరించడానికి కారణం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

**ఆడిట్ ఆదేశాలు సున్నా, చర్యలు శూన్యం!**

మహిళా మార్ట్ వ్యవహారాలపై అనుమానాలు తలెత్తినప్పుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులను మూడు సార్లు ఆడిట్ చేయించమని ఆదేశించారని సమాచారం. కానీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో ఆడిట్ జరగలేదు. ఇప్పుడు అవినీతి వార్తలు బయటపడి, సభ్యులు ప్రశ్నిస్తుంటే... "మేము ఎమ్మెల్యే గారి మనుషులం. మాకు పైనుంచి అండ ఉంది" అని బెదిరింపులకు పాల్పడుతున్నారని సభ్యులు వాపోతున్నారు. ఎమ్మెల్యేకు నిజంగా ఈ అక్రమాలు తెలియకుండా జరుగుతున్నాయా, లేక ఆయన మద్దతుతోనే ఇవన్నీ నడుస్తున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**టీఎల్ఎఫ్ నిధులపై లెక్కలేదు!**

2013 నుంచి 75 మహిళా సమైక్యాల నుంచి ఏటా రూ. 4.5 లక్షల చొప్పున సుమారు రూ. 57 లక్షలకు పైగా టీఎల్ఎఫ్ ఖాతాలో జమ కావాలి. కానీ ఇప్పుడు ఆ డబ్బులకు సంబంధించి ఎలాంటి లెక్కలు, వివరాలు లేవు. సభ్యులకు ఎంత మొత్తం ఉందో కూడా చెప్పకుండా, పేరుకు మాత్రమే సమీక్షలు నిర్వహిస్తున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులతో విసిగిపోయిన పలు సమైక్యాలు, "ఇలాంటి వారితో కొనసాగలేం" అని సమావేశాలు జరుపుకుంటున్నాయి. త్వరలో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపే అవకాశం ఉందని హెచ్చరికలు కూడా ఇస్తున్నాయి.

**ఓబీ కమిటీ మౌనం వెనుక?**

మహిళా మార్ట్‌కు సంబంధించిన ఓబీ (ఆఫీస్ బేరర్) కమిటీ సభ్యులు ఇప్పటివరకు ఈ విషయంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "వాటాలు అందినవారు ఎందుకు మాట్లాడతారు? వాళ్లు కూడా ఈ దోపిడీలో భాగమేనేమో" అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. "దోపిడీకి ఇది ఒక వ్యవస్థలా మారిపోయింది" అని మహిళా సంఘాలు తీవ్రంగా ఆవేదన చెందుతున్నాయి.

**ప్రజాప్రతినిధిపై అనుమానాలు పెరిగే అవకాశం..**

ఈ అవినీతి వ్యవహారం వెలుగులోకి వస్తున్నా, ఎమ్మెల్యే గొండు శంకర్ తగిన చర్యలు తీసుకోకపోతే, ఆయనపై కూడా ప్రజల్లో అనుమానాలు పెరగడం ఖాయం. ప్రజల డబ్బును మింగినవారికి మద్దతు ఇవ్వడం లేదా పట్టించుకోకపోవడం ఏ ప్రజాప్రతినిధికీ తగినది కాదని మహిళలు స్పష్టం చేస్తున్నారు. వెంకటరావు, నాగలక్ష్మిలకు అండగా ఉన్నవారి గుట్టు త్వరలోనే బయటపడుతుందని సంకేతాలు వినిపిస్తున్నాయి.



## తీరానికి మృతదేహాలు

**సంతబొమ్మాళి, ఆగస్టు 6(వార్త):** భావనపాడు సముద్ర తీరంలో మంగళవారం సాయంత్రం గల్లంతయిన ముగ్గురు పాలిటెక్నికల్ విద్యార్థులు దున్న దుర్యోధన, తిమ్మల జస్వంత్, రాయల రాజేష్ మృతదేహాలు బుధవారం తీరానికి చేరాయి. మెరైన్ సీఐ రాము ఆధ్వర్యంలో మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు రెండు బృందాలుగా విడిపోయి రాత్రంతా సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం అర్ధరాత్రి సుమారు 12 గంటలకు తిమ్మల జస్వంత్ మృతదేహం భావనపాడు తీరానికి చేరింది. ఆ తర్వాత గంటన్నర వ్యవధిలో రాత్రి 1.30 నిమిషాలకు రాయల రాజేష్ మృతదేహం అదే తీరానికి చేరింది. దున్న దుర్యోధన మృతదేహం బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు భావనపాడు తీరానికి కొట్టుకొచ్చింది. మృతదేహాలకు శవపంచమా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.



## పట్టులోగాం ఆశ్రమ వివాదంపై.. దర్యాప్తు

* ఆశ్రమంలో ఆరా తీసిన అధికారులు * విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి రాతపూర్వకంగా వివరాల సేకరణ * విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలంటూ హెచ్చరిక * పీవోకు నివేదిక ఇస్తామన్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అన్న దొరై

**మందస, ఆగస్టు 6(వార్త):** మందస మండలం పట్టులోగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కొద్ది రోజులుగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలో ఉపాధ్యాయినుల మధ్య ఆధిపత్య పోరుతో పాఠాలు సక్రమంగా బోధించడం లేదంటూ పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపించారు. సబ్జెక్టు పరంగా సందేహాలు అడుగుతుంటే నివృత్తి చేయకుండా విద్యార్థినులను పలువురు ఉపాధ్యాయినులు దుర్భాషలాడుతూ ఇష్టానుసారంగా దూషిస్తున్నారంటూ విద్యార్థినుల తల్లిదండ్రులు ఇటీవల ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో మంగళవారం పాఠశాల గేటు వద్ద విద్యార్థినులు, తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొరైతో కూడిన అధికార బృందం ఆశ్రమ పాఠశాలకు చేరుకొని దర్యాప్తు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు, తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు నుండి రాతపూర్వకంగా అభిప్రాయాలు, ఫిర్యాదులు సేకరించారు. అదేవిధంగా హెచ్‌ఎం, ఉపాధ్యాయినుల నుండి లిఖిత పూర్వకంగా అభిప్రాయాలు, ఫిర్యాదులు తీసుకున్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమగ్ర నివేదికను తయారుచేసి ఐటిడిఏ పిఓకు అందజేస్తామన్నారు. ఆయన వెంట ఏటిడబ్ల్యూఓ మల్లికార్జునరావు, ఎంఈఓ ఎం.లక్ష్మణ రావు, ఎస్సై కె.కృష్ణ ప్రసాద్ ఉన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## శ్రీముఖలింగం ఆలయానికి వాటర్ కూలర్ బహుకరణ

**జలుమూరు, ఆగస్టు 6(వార్త):** శ్రీముఖలింగేశ్వర అలయానికి యూనియన్ బ్యాంకు వారు వాటర్ కూలర్ అందజేశారు. భక్తులు సౌకర్యార్థం రూ.38,000 విలువ చేసే కూలర్‌ను ఈవో టి.వాసుదేవరావుకు బుధవారం అందించారు. యూనియన్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమరాం శంకర్, రీజనల్ మేనేజర్ టి.రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గాయిత్రి అచార్య తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ షాప్‌లో చోరీ ..రూ.లక్ష అపహరణ





**పలాస, ఆగస్టు 6 (వార్త):** కాశీబుగ్గ బాలాజీ మొబైల్ షాప్‌లో లక్ష రూపాయల నగదు చోరీ గురైనట్ల కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. కేటీ రోడ్ లో ఉన్న బాలాజీ మొబైల్ షాప్ క్యాష్ కౌంటర్‌లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాప్ యజమాని నిమ్మన షణ్ముఖరావు మంగళవారం రాత్రి షాపు యథావిధిగా తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. బుధవారం ఉదయానికి వచ్చి షాప్ తాళాలు తెరిచేందుకు ప్రయ త్నించగా అప్పటికే అవి తెరిచి ఉండడం గమనించి, కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. శ్రీకాకుళం నుంచి క్లూస్ టీం కాశీబుగ్గ చేరుకొని సంఘటన స్థలంలో వివరాలు సేకరించారు. కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# శక్తి యాప్‌తో మహిళల భద్రతకు రక్షణ







**జి.సిగడాం, ఆగస్టు 6 (వార్త):** మహిళల భద్రతకు 'శక్తి' యాప్ ఓ రక్షణ కవచమని ఎస్.ఐ మధుసూదనరావు తెలిపారు. బుధవారం పెంట గ్రామంలో శక్తి యాప్ చట్టాలపై విస్తృతంగా విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపడతారన్నారు. గ్రామాల్లో ఎవరైన అపరిచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

**జలుమూరు, ఆగస్టు 6(వార్త):** శ్రీముఖలింగం ఉన్నత పాఠశాలలో బుధవారం శక్తి యాప్ అవగాహన కల్పించారు. యాప్ ఉపయోగాలను, పనితీరును డెమో రూపంలో విద్యార్థునులకు వివరించారు. ఆపద సమయంలో శక్తి యాప్ ఆసరాగా నిలుస్తుందన్నారు. యాప్ ఉన్న సెల్ ఫోను మూడుసార్లు కదిలిస్తే ప్రమాద సమాచా రాన్ని చేర వేస్తుందన్నారు. గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఎస్ఐ గిరిధర్ మాట్లాడుతూ.. సెల్ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

# యూడీఎఫ్ అధ్యక్షుడు తండ్రి కర్రయ్యకు పలువురి పరామర్శ

**మందస, ఆగస్టు 6(వార్త):** ఉద్దానం అభివృద్ధి వేదిక అధ్యక్షుడు సోర్ర రామారావు తండ్రి సొర్ర కర్రియ్యకు కిడ్నీవ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ మాజీ మెంబర్ బత్తిని లక్ష్మణ్, యూడీఎఫ్ సభ్యులు కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కిడ్నీ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలని చూసి చాలా ఆవేదనకు గురయ్యామని వారు తెలిపారు.

రూ.800కోట్లతో ఇంటింటికీ వైస్సార్ శుద్ధజలం ప్రాజెక్ట్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించినప్పటికీ ఇంకా ఉద్దానం ప్రాంతంలో ప్రజలు ప్రాణాల్ని కాపాడుకోలేకపోవడం చాలా బాధాకరమన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, నిరంతరం నెఫ్రాలజిస్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవా లని కోరారు. ఉద్దానం ప్రాంతంలోని మెజార్టీ ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు డిమాండ్ మేరకు కిడ్నీ వ్యాధితో చనిపోయిన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యూడీఎఫ్ సభ్యులు దున్న గాంధీ, పిచ్చుక కిరణ్, బొడ్డు దాసు, బెలమర జీవన్, గుంటు కపిల్ పాల్గొన్నారు.





## సీబీఎస్ఈ క్లస్టర్ 7 అథ్లెటిక్స్ పోటీలకు జ్ఞానభారతి విద్యార్థులు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** సీబీఎస్ఈ క్లస్టర్ 7 అథ్లెటిక్స్ పోటీలకు జ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు తరలి వెళ్లారు. ఏడుగురు బాలురు, నలుగురు బాలికలు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కానుపూరు అక్షర విద్యాలయ సీబీఎస్ఈ పాఠశాలలో ఈ పోటీలు ఈనెల ఐదో తేదీ నుంచి పదో తేదీ వరకు ఈ పోటీలు జరుగుతున్నాయి. విద్యార్థులకు పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్య నిర్వహణ అధికారి జోహార్‌ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ పండా, రామచంద్రారెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**జలుమూరు, ఆగస్టు 6(వార్త):** చల్లవానిపేట జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం ఎస్ఐ అశోక్‌బాబు వాహన తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి అపరాధ రుసుం విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని వారికి సూచించారు.

## జేసీఐ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు శిక్షణ




**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేసీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ది గోల్ ఇంజిన్ అనే అంశంపై జోన్ ట్రైనర్ ఈశ్వర్ అవగాహన కల్పించారు. లక్ష్యాన్ని సాధించుటకు ఆలోచనా దృక్పథం ఎలా మలచుకోవాలి, మానసిక స్థితి ఎలా మెరుగు పరచాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జేసీఐ ఇచ్ఛాపురం ప్రెసిడెంట్ కాళ్ల జైదేవ్, సెక్రటరీ మోహన్ వెంకటేష్, షణ్ముఖ్, సంతోష్ సాహు, అధ్యాపకులు లోకేష్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యలో మార్పులపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలి

**పలాస, ఆగస్టు 6 (వార్త):** ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాదిలో వచ్చిన మార్పులు, మారిన సిలబస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆ దిశగా వారిని సన్నద్ధం చేయాలని ఇంటర్ విద్య ఇన్‌చార్జి డీవీఈవో (ఆర్ఐవో) దుర్గారావు అధ్యాపకులకు సూచించారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం సందర్శించిన ఆయన ప్రణాళికాబద్ధ బోధనతో మంచి ఫలితాల దిశగా శ్రమించాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## చల్లవానిపేట జడ్పీ పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డీఈవో



**జలుమూరు, ఆగస్టు 6(వార్త):** చల్లవానిపేట జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా డిప్యూటీ డీఈవో విజయకుమారి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆమె హాజరు పట్టికతో పాటు రికార్డులను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు రికార్డులు పూర్తి చేయాలని హెచ్‌ఎం నిర్మలాదేవికి ఆదేశించారు. విద్యార్థులకు మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.



## ప్రకృతికి చేదోడుగా గ్లో సంస్థ

**-చెట్టు నీడలో సేద తీరుతున్న ప్రయాణికులు**

**పలాస, ఆగస్టు 6 (వార్త):** గ్లో సంస్థ ద్వారా ఎనిమిదేళ్ల క్రితం యార్లగడ్డ వెంకన్న చౌదరి ముందు చూపుతో గరుడకండి నుంచి బ్రాహ్మణతర్ల వెళ్లే మార్గంలో ఆ మొక్కలు నాటించారు. ఆ మొక్కలు వృక్షాలై ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తూ, ఎండ తీవ్రత నుంచి కాపాడుతున్నాయి. మంగళవారంటిడిపి యూనిట్ 9 కన్వీనర్ బూర్ల కృష్ణంరాజు, మామిడి ఆనందరావు ఎండ తీవ్రతకు గురై పాతదేపురం వద్ద వీసీ నాటిన మొక్క కింద సేద తీర్చుకుంటూ ఆయన ఆలోచనలకు హ్యాట్సాఫ్ అని కొనియాడారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు విడివిడిగా మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ జనరేషన్ మంత్ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, చేతి రాత పోటీలు బుధవారం నిర్వహించారు. జ్ఞానభారతి, స్వర్ణభారతి, శాంతినికేతన్, వినాయక విద్యా నికేతన్, హెబ్రాన్, రవీంద్రభారతి, కస్తూరిభా పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సత్యసాయి, రత్తకన్న పాఠశాల ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. మోహన్ వెంకటేష్, రామకోటి, రామారావు, షణ్ముఖ, కృష్ణారావు, దినేష్, కృష్ణ మూర్తి, నవీన్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ముఖహాజరు




**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** ఇచ్ఛాపురం ఎంపీడీవో ఆఫీసులో ఇచ్ఛాపురం, కవిటీ మండలాలకు సంబంధించిన సాంకేతిక సహాయకులకు, క్షేత్ర సహాయకులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఉపాధి కూలీల కు ముఖ ఆధారిత హాజరు పంపించడం, ఈఎంఎంఎస్ ద్వారా హాజరు పంపించడం, సెక్యూరిటీ లాగిన్, యుక్తధార అప్లికేషన్‌పై ఏపీడీ చల్లా శ్రీనివాస్ రెడ్డి శిక్షణ ఇచ్చారు.ఎంపీడీఓ రామారావు, ఏపీవో శ్రీనివాస్, మోహన్ రావు, సురేష్, నీలంబరం, రెండు మండలాలకు సంబంధించిన సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**పలాస, ఆగస్టు 6 (వార్త):** మాదక ద్రవ్యాల కోసం బుధవారం పలాస రైల్వే స్టేషన్‌లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ట్రైన్ లో గంజాయి, డ్రగ్స్ వంటి పదార్థాల కోసం డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని, ఎంతటి వారైనా మాదక ద్రవ్యాలు కలిగి ఉంటే ఎలాంటి శిక్ష అయినా విధించేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఒడిస్సా కు సరిహద్దుగా ఉండడంతో పలాస రైల్వే స్టేషన్ తరుచుగా గంజాయి రవాణా చేస్తుండంతో ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో కాశీబుగ్గ, పలాస జిఆర్‌పి, ఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు**

**పలాస, ఆగస్టు 6 (వార్త):** పలాస మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆదేశించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటికి సంబంధించిన పైపులైను పద్మనాభపురం వద్ద మరమ్మతులకు గురికావడంతో మంచినీటి సరఫరాకు పట్టణానికి సంబంధించి ఆటంకం ఏర్పడింది. బుధవారం మరమ్మతుల పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు. ప్రజలకు తాగునీరు సరఫరా వెంటనే చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయన వెంట పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, డీఈ కనకరాజు, ఏఈలు కరుణాకర్, అలేఖ్య, కౌన్సిలర్ సవర సోమేశ్, డబ్బిరు నాగు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# తీర ప్రాంత భద్రతపై అవగాహన



**బారువ, ఆగస్టు 6(వార్త):** బారువా కొత్తూరు గ్రామంలో బారువ మెరైన్ సీఐ వి.రమేష్ సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహనా సదస్సు నిర్వహించారు. మత్స్యకార భద్రత, సముద్ర మార్గం గుండా చొరబాటుదారులపై నిఘా, ముందస్తు సమాచారంపై అవగాహన కల్పించారు. మత్స్యకారులు ఒంటరిగా వేటకు వెళ్లకూడదని, తుఫాన్ సమయాల్లో మెరైన్ పోలీసు వారి హెచ్చరికలు పాటించాలని, ఆ సమయంలో వేట ఆపివేయాలని, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బోట్లో లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్ లు ఉంచు కోవాలని, దేశం జెండా బోట్ పై ఎగరాలని, బోట్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలని రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, రాత్రివేళలో లైట్ వెలిగించాలని, బోట్లో ఎరుపు గుడ్డ తప్పనిసరిగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు లేక అనుమానస్థితి పరాయి దేశ పడవలు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని, దేశ సరి హద్దు దాటరాదని సూచించారు. కార్యక్రమంలో వీఆర్‌వో వి.భగీరధి, ఫిషరీస్ అసిస్టెంట్ హేమలత, సాగర్‌మిత్ర హైమా వతి, మత్స్యకార ప్రెసిడెంట్ అమర లోకనాథం, మెరైన్ ఏఎస్ఐ కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

# సేవలే గుర్తింపునిస్తాయి



**మందస, ఆగస్టు 6(వార్త):** కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం సేవ లందించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో తెలుగు, హిందీ, సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేసిన ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎస్.కిరణ్‌కుమార్ జూన్‌లో బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారు. వీరిని సన్మానిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల పీఎంసీ చైర్‌పర్సన్ ప్రతినిధి కోమటి తిరుపతిరావు, సర్పంచ్ కుటుంబ సభ్యులు ఎస్.ప్రకాశరావు, ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, జి.భీమారావు, జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎ.అప్పారావు, బి.పాపమ్మ, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది వై.పార్వతి, టి.జ్యోతి, మధ్యాహ్నభోజన సిబ్బంది, ఆయాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**హిరమండలం/ఎల్ఎన్ పేట, ఆగస్టు 6(వార్త):** తమ వృత్తిలో చేసిన సేవలే ఆ ఉద్యోగికి తగిన గుర్తింపు తెస్తాయని ఎంఈవో1 కె.రాంబాబు, ఎంఈవో2 కె. దాలయ్య అన్నారు. హిరమండలం, చిన్న కోరాడ పాఠశాలలో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కరణం నాగరాజు, పి.జయమ్మను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ బదిలీ అనేది ఉద్యోగములో ఒక భాగమని, వీరంతా తమ వృత్తిని దైవంగా భావించి తమతమ విధులను నిర్వర్తించేవారిని విద్యార్థులతో ఎంతో మమేకమై ఉండేవారిని నిరంతరం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి కృషిచేసే వారి సేవలు ఎన్నడూ మరువ లేనివని కొనియాడారు. అలాగే తాము పని చేసిన పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తే మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ టి.కేశవరావు, ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దేవిక, జ్యోతి, గిరి, కమిటీ చైర్మన్ జి.మహాలక్ష్మి, ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా కంచి బెహరా జన్మదిన వేడుకలు

**మందస, ఆగస్టు 6(వార్త):** మందస ఎంపీటీసీ కంచిబెహరా జన్మదిన వేడుకలు మందసలో ఘనంగా జరిగాయి. మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావుతో పాటు తురక గణపతి, మద్ది మోహన్, సీతారాం బెహరా, పలువురు నాయకులు అభినందనలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. వైసీపీ అభివృద్ధికి కృషి చేస్తున్న కంచి బెహరా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, 'హ్యాపీ బర్త్ డే టు కంచి' అంటూ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కంచి బెహరా మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.









# తల్లిపాల వారోత్సవాలు

**మందస, ఆగస్టు 6(వార్త):** కిల్లోయి సెక్టార్ పరిధిలో గల బసవసాయి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. బాలింతలకు పాలు ఇచ్చేవిధానం తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పి.అరుణ, సూపర్ వైజర్లు రామలక్ష్మి, జయలక్ష్మి, లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, ఆగస్టు 6(వార్త):** బెల్లుపడ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఘనంగా తల్లి పాల వారోత్సవాలు జరిపారు. కౌన్సిలర్ ప్రతినిధి గువ్వాడ సౌజన్య తల్లిపాల విశిష్టత, ప్రయోజనాలు తల్లులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం ప్రతినిధి సంతోష్ కుమార్ రథో, సూపర్‌వైజర్ సుజాత అంగన్వాడి కార్యకర్తలు ఎస్.కోమలాంగి, పుష్పాంజలి, లాలిత్య, ఆశ వర్కర్ ఇంద్రాణి పాల్గొన్నారు. చిన్న మేదర వీధి 1, రథం వీధి పరిధిలో తల్లిపాల వారోత్సవంలో సిడిపిఓ, సూపర్వైజర్స్, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. పాత బజారు వీధిలో బాల్య వివాహం నిలుపుదల చేశారు. ఐసిడిఎస్ ఇచ్ఛాపురం సిడిపిఓ రాజేశ్వరి, సెక్టార్ సూపర్వైజర్, బిపిసి, అంగన్వాడి కార్యకర్తలు బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలికకు పెళ్లి చేసేందుకు సిద్ధపడుతుండగా నిలిపివేశారు.

**పలాస, ఆగస్టు 6 (వార్త):** పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని టిడిపి యూనిట్ 9 కన్వీనర్ కృష్ణంరాజు అన్నారు. బుధవారం కిస్టుపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశువుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా తల్లి పాలు శిశువుకు దివ్య ఔషధంగా ఉపకరిస్తాయన్నారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్త చంద్రావతి, గ్రామ పార్టీ అధ్యక్షులు తులసి రావు, ఉపాధ్యక్షులు ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.





**నందిగాం, ఆగస్టు 6(వార్త):** బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు తల్లిపాలు పెట్టాలని అవి శ్రేష్టమైనవిఅని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదాబాయి అన్నారు. జడ్యాడ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాలు వారోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పలాస, ఆగస్టు 6 (వార్త):** తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివనని ఐసీడీఎస్ పీవో కె.పార్వతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు బుధవారం టెక్కలిపట్నం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకి తల్లిపాలను ఇవ్వడం తల్లితోపాటు బిడ్డ ఆరోగ్యం మెరుగుగా ఉంటుందన్నారు. పిల్లలకు కూడా ఇన్ఫెక్షన్లు, డయేరియా, వాంతులు వంటి సమస్యలు రావని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణులకు సీమంతం జరిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లతా, కార్యకర్తలు నిర్మల, హేమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న బోధనలో దిట్ట కుమారస్వామి

### మండల , జిల్లా స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా విభూతి

**సంతబొమ్మాళి, ఆగస్టు 6(వార్త):** విద్యలో ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థి భవిష్యత్తును రూపొందించడంలో చాలా ముఖ్యమైనది. ప్రతిరోజు గొప్ప ఉపాధ్యాయులు విద్యార్థులను నేర్చుకోవడం జీవితం ద్వారా మార్గనిర్దేశం చేయడానికి కృషి చేస్తారు. మంచి ఉపాధ్యాయుడు కష్టమైన అంశాలను స్పష్టంగా సరళంగా వివరిస్తాడు. వివిధ రకాలుగా విద్యను 1996 నుండి బోధించడంలో విభూతి కుమారస్వామిని ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. కొల్లిపాడు మోడల్ ప్రాథమిక పాఠశాలలో సహ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విభూతి కుమారస్వామి 29 ఏళ్ల క్రితం ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. అప్పటినుండి వృత్తినే దైవంగా భావిస్తూ పాఠ్య బోధనలో కొత్తదనం, పదరచనలలో మేటాతనం, అంతరించిపోతున్న ప్రాచీన కళలు సాంప్రదాయాలు బోధనతో విద్యా రంగంలో తెరమీదకు తీస్తున్న ఒక కృషివలుడు కుమారస్వామి. తోలుబొమ్మలాట, కోలాటం తప్పిడి గుళ్ళు, దసరా పాటలు వివిధ రకాల బోధనలో కుమారస్వామి ముందుంటారని చెప్పవచ్చు. విద్య బొమ్మ అయితే ఈయన క్రమశిక్షణ బొరుసు అనేది కుమారస్వామి ప్రత్యేకతగా పలువురు చెప్పుకుంటున్నారు. 2024వ సంవత్సరంలో మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోను ఒకేసారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ఇతని కృషి అంకిత భావానికి నిదర్శనం. వివిధ పాఠశాలల్లో పని చేసినప్పుడు నవోదయ, రెసిడెన్షియల్ పాఠశాలలకు పలువురు విద్యార్థులు ఎంపిక కావడం కుమార్ స్వామి విశేషం. పాఠశాల సమయం అయిపోయిన తర్వాత అదనపు సమయంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన చేయడం అతని కృషి. కుమారస్వామి విచిత్ర వేషాధారణ పులివేషం, తప్పిడి గుళ్ళు సత్యహరిచంద్ర ఏకపాత్రాభినమాలతో తను పోషిస్తూ డొక్కా సీతమ్మ, పొట్టి శ్రీరాములు దేశ స్వతంత్ర సమరయోధుల వేషధారణలు విద్యార్థులచే ప్రదర్శించడం ఒక ప్రత్యేకత. గ్రామాలలో కొందరికి మత్తు పదార్ధములు సేవించుట ద్వారా కలిగి నష్టాలను వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ ద్వారా కొందరిలో మార్పు తీసుకురావడం కుమారస్వామి విశేషం. పర్యావరణం పై గ్రామస్తులకు అవగాహన కల్పించడంలో కృషి చేయడం అతని ప్రత్యేకత. మారుతున్న కాలాన్ని అనుసరించి తాను విద్యాబోధనను మార్చుకుంటూ వయసు మీరుతున్న ముందుకు వెళ్లడం ఆయన నేటి యువతరానికి తీసిపోరని అతని సహజ నైజం గా చెప్పుకుంటూ ఉంటారు. కుమార స్వామి విద్యా విశేషాలను కృషి పట్టుదలను ఆయా గ్రామాలలో అనేక సందర్భాలలో ప్రస్తావించడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. ఏదేమైనా విద్యకు స్వామి మారుపేరు అనేది అతిశయోక్తి కాదు.



## ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు దాతృత్వం



**మందస, ఆగస్టు 6(వార్త):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్ బాబు దాతృత్వం చూపారు. మందస మండలంలోని కుంటికోట గ్రామానికి చెందిన శరత్‌బాబు అన్ని రంగాల్లో కూడా ముందుంటారు. విద్యార్థులను ప్రోత్సహించడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం, నటనారంగం, బోధనలో సాంకేతికత చూపుతుంటారు. వీటితో పాటుగా కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం ఆయన నైజం. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న సీహెచ్ రంజిత్ అనే విద్యార్థి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఇచ్ఛాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాధ్య తలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ చింతాడ శరత్ బాబు తనదైన శైలిలో స్పందించారు. అధ్యాపకులకు కూడా సమస్యను చెప్పి, వారు సాయం తీసుకుని, ముందుగా ఆయన కొంత మొత్తాన్ని అందించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థుల సాయంతో రూ.12వేలను విద్యార్థికి అందిచ్చారు. ఆమదాలవలస ప్రిన్సిపాల్ శ్యామ్ సుందర్, ఆర్జేడీ ఆదినారాయణరావు ద్వారా ఈ మొత్తాన్ని బాధిత విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం వృత్తి విద్యా శాఖ అధికారులు తవిటినాయుడు, దుర్గారావు, పలు కళాశాలల ప్రధాన ఆచా ర్యులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ శరత్ బాబు తెలిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546